సంక్షేమం, అభివృద్ధే మా లక్ష్యం

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా
- రాపూరు మండలంలో విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

రాపూరు : ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం రాపూరు మండలం సిద్ధవరం, చెర్లోపల్లి, జోరేపల్లి, బొజ్జనపల్లి, తూమాయి, గిలకపాడులో ప్రచారం, రోడ్డు షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోను బీజేపీ నేతలే నమ్మడం లేదన్నారు. గతంలో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. రుణమాఫీ, వడ్డీ మాఫీ అని కల్లబొల్లి మాటలు చెప్పాడన్నారు.

రూ.53 కోట్లతో అభివృద్ధి పనులు

వెంకటగిరి నియోజగవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.53 కోట్లను మంజూరు చేయించినట్టు తెలిపారు. వాటిలో రూ.48 కోట్లతో పనులు చేపట్టామన్నారు. తనను గెలిపిస్తే శాశ్వత అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, పార్టీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ధనుంజయరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, ఎంపీటీసీ రేవూరు రామచంద్రయ్య, నువ్వుల మంజుల, చెంచురామిరెడ్డి, కలపాటి మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ,శ్రీధర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, రమణారెడ్డి, కోటేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

నేదురుమల్లి సమక్షంలో పార్టీలో చేరిక



టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం మండలం మర్లపూడికి చెందిన టీడీపీ నాయకులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. సైదాపురం వైఎస్సార్ సీపీ నాయకులు మన్నారపు రవికుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

విద్య, వైద్యానికి పెద్ద పీట

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని తెలిపారు. వాటిలో ఇప్పటికే ఐదు కాలేజీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచారని గుర్తు చేశారు. నాడు–నేడు కింద ఆస్పత్రులను అభివృద్ధి చేశారని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చి పిల్లలకు మెరుగైన విద్య అందిస్తున్నారని వెల్లడించారు. 4 పోర్టులు, 10 ఫిషరీ హార్బర్లు తీసుకువచ్చారని వివరించారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నేతకు నివాళి



నరసయ్యకు నివాళులర్పిస్తున్న రాజ్యలక్ష్మి

దక్కిలి: అల్తూరుపాడు పంచాయతీ చీకిరేణిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు చాట్ల చిన్నరాజా, శ్రీనివాసులు తండ్రి నరసయ్య సోమవారం మృతి చెందారు. మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి అక్కడికి వెళ్లి నరసయ్యకు నివాళులర్పించారు. అల్తూరుపాడు సొసైటీ అధ్యక్షుడు పాదిలేటి దశరథరామిరెడ్డి ఉన్నారు.

వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ ప్రారంభం

గూడూరు రూరల్ : గూడూరు క్రికెట్ క్లబ్, అల్లూరు ఆదిశేషారెడ్డి క్రికెట్ క్లబ్ సంయుక్తంగా గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో సోమవారం వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శిబిరంలో పాల్గొనే క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. గూడూరు క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు, జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రటరి కె.మునిగిరీష్, కోచ్ వైవీ సురేంద్రరెడ్డి, నెల్లూరు కోచ్ జుల్కర్, ఎన్‌డీసీఏ ప్రతినిధి నవా జుద్దీన్, గూడూరు సబ్ సెంటర్ కోచ్ లవకుమార్, రజనీకాంత్, సుమన్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

వెంకటగిరి అభివృద్ధి ప్రణాళిక విడుదల

వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరి పట్టణం నేదురుమల్లి భవనం వద్ద సోమవారం బీసీ ఆత్మీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, ఎంపీలు బీదా మస్తాన్‌రావు, గురుమూర్తి, ఎమ్మెల్సీ పోతుల సునీత సమక్షంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెంకటగిరి అభివృద్ధి ప్రణాళిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మా ట్లాడుతూ నేదురుమల్లి కుటుంబానికి మంచి పేరు ఉందన్నారు. వారి వారసుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెంకటగిరిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళి కను తయారుచేయడం సంతోషంగా ఉందని తెలిపా రు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ నేదురుమల్లి కుటుంబం ఏదైనా చెప్పిందంటే కచ్చితంగా చేస్తార ని పేర్కొన్నారు. 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

నేదురుమల్లిని కలిసిన మల్లెమాల నేతలు

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సోమవారం బాలాయపల్లి మండలం మల్లెమాల గ్రామస్తులు ఎంపీపీ గూడూ రు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నేదురుమల్లిని కలిసిన వారిలో వెంకటేశ్వర్లు, మురళీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెంకటగిరి యాదవ్ సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్ యాదవ్, మొదలియర్ కుమార్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.





నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో మల్లెమాల గ్రామస్తులు, విజయ్‌కుమార్ యాదవ్ తదితరులు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

వెంకటగిరి రూరల్ : పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలిచి ఎమ్మెల్యేగా తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె సోమవారం వెంకటగి రి పట్టణంలోని 13, 14 వార్డుల్లో ప్రచారం చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నేత అర్జున్‌గారి మురళీ, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన చల్లా శివకుమార్, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, మస్తానమ్మ, ప్రముఖ వైద్యులు వెంకటసుబ్బానాయుడు, చల్లా వెంకటేశ్వర్లు, అవుల వేణు, అవ్వల ఆకోశ్, శ్రీనివా స్, పన్న మంజులమ్మ, చలమ్మ, నక్కా వెంకటరమణయ్యను పరామర్శించారు. ఇటీవల మృతి చెంది న మిఠాయి జయరామయ్య, కంచర్ల పుల్లయ్య సతీమణి, లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే వెంకటగిరి రూరల్ మండలంలోని సీపీవి కండ్రిగ ఎస్టీ కాలనీలో పర్యటించారు.



ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వైఎస్సార్‌సీపీతోనే వెంకటగిరి అభివృద్ధి

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్‌సీపీతోనే వెంకటగిరి అభివృద్ధి సాధ్యమని వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు, ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణయాచేంద్ర తెలిపారు. ఆయన సోమవారం పాళెంకోట, మొక్కలపాడు, త్రిపురాంతక బట్లపల్లి, లాలాపేటలో ప్రచారం చేశారు. పేద ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఆయనకు అందరూ అండగా నిలవాలన్నారు. సర్వజ్ఞ కుమార యాచేంద్ర మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పేదల పార్టీ అని తెలిపారు. ఇంటి వద్దకే రేషన్, పింఛను, ప్రభుత్వ సేవలను అందించిన ఘనత జగనన్న వల్లే సాధ్యమైందన్నారు. ఈ ప్రభుత్వమే మళ్లీ రావాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు బొలిగర్ల మస్తాన్‌యాదవ్, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, ఎంఏ నారాయణ, కావేరిపాకం రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల గిరియాదవ్, వేణురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల ఆధ్వర్యంలో..

వెంకటగిరికి చెందిన కౌన్సిలర్లు సుబ్బారావు, మాడా జానకిరామయ్య, ఆరి శంకరయ్య సోమవారం 1, 6, 14 వార్డుల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన పనులు, మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. అప్పిన కాంతారావు, చెంజి ప్రసాద్, తిరుమల, మమత, సాయితేజ, కె ప్రసాద్, శ్రీనివాసులు, నారాయణ, పోలయ్య, వెంకటయ్య, రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఆదే విధంగా వెంకటగిరిలోని 19, 22, 25 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వార్డు కౌన్సిలర్లు వహిదా, చింతపట్ల ఉమామహేశ్వరి, సుభావలి ప్రచారం చేశారు. 24వ వార్డులో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు ప్రచారం చేశారు. కౌన్సిలర్లు కళ్యాణి, ధనియాలరాధ, నాయకులు చింపట్ల మురళీ, వాసు, గౌస్‌బాషా, సురేష్ , కసరు రామయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

బాలాయపల్లి(సైదాపురం) : గాజులపల్లి వైఎస్సార్ సీపీ నాయకుడు కాసారం నీలకంఠం సోమవారం గాజులపల్లిలో ప్రచారం చేశారు. చెలికం చిరంజీవిరెడ్డి, సర్పంచ్ చప్పిడి గాయత్రి, సొసైటీ అధ్యక్షుడు రంగనాథం, శ్రీనివాసులురెడ్డి, గురవయ్య, మల్లికార్జున్, వినోద్, మారెళ్ల మాధవ్, ఏగూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయికృష్ణయాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్ర



బాలాయపల్లి: ప్రచారం చేస్తున్న నేతలు



వెంకటగిరి 14వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ఆరి శంకరయ్య



వెంకటగిరి 1వ వార్డులో కౌన్సిలర్ సుబ్బారావు ప్రచారం

60 మంది వలంటీర్ల రాజీనామా

చిల్లకూరు : మండలంలోని పొన్నవోలు, చింతవరం, పారిచెర్లవారిపాళెం, వల్లిపేడు, కడివేడు, కమ్మవారిపాళెం గ్రామాలకు చెందిన 60 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. పత్రాలను మండల పరిషత్ సిబ్బందికి అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకుల ఆరోపణలకు మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

రెండో రోజు 905 పోస్టల్ బ్యాలెట్ల వినియోగం

గూడూరు రూరల్ : 120- గూడూరు (ఎస్సీ) అసెంబ్లీ నియోజవర్గానికి సంబంధించిన 905 మంది ఉద్యోగులు సోమవారం పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లోని 7 పోలింగ్ బూత్‌లలో వారు ఓటు హక్కును వినియోగించుకున్నట్టు రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. రెండు రోజుల్లో 2,101 ఓట్లు పోలైనట్లు పేర్కొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు మరో అవకాశం

వెంకటగిరి రూరల్ : ఎన్నికల విధులకు నియమితులై, పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోని వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు మరొక అవకాశం ఇస్తున్నట్టు రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్ర తెలిపారు. సిబ్బంది వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో 7, 8వ తేదీల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీఎం జగనన్నతోనే ప్రజా సంక్షేమం



చిల్లకూరు: తిప్పగుంటపాళెంలో ప్రచారం చేస్తున్న నాయకులు



టీడీపీ నేత నిమ్మాని ప్రసాద్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి, రేవంత్ చక్రవర్తి



కోట: ఉచ్చూరివారిపాళెంలో ప్రచారం చేస్తున్న నాయకులు



గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న యద్దల నరేంద్ర రెడ్డి, ఎంపీపీ గురవయ్య

వాకాడు : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజాక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి , మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. వారు సోమవారం దుగ్గరాజపట్నం, తిరుమూరు, కొండూరు పంచాయతీల్లో ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబు అలవికాని హామీలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. అనంతరం వారి సమక్షంలో రెడ్డిపాళెం గ్రామానికి చెందిన టీడీపీ నేత నిమ్మాని ప్రసాద్ వైఎస్సార్‌సీపీలో చేరారు. నేతలు కొడవలూరు దామోధర్‌రెడ్డి, రౌతు రామకృష్ణ, ఎస్కే హిదయతుల్లా, దువ్వూరు అజిత్‌కుమార్‌రెడ్డి, సన్నా రెడ్డి రామచంద్రారెడ్డి, మహేంద్ర, మధురెడ్డి, శరత్‌కుమార్, పి కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, నల్లపరెడ్డి, వెంకటరత్నం, వివి రమణయ్య, పి రాజశేఖర్‌రెడ్డి, ఆర్ రవీంద్ర, ఎ క్రాంతి, వాకాటి రవి, శేఖర్, కిషోర్, నాగరాజు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు రూరల్ : గూడూరు 30వ వార్డులో మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి ప్రచారం చేశారు. పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి నాసిన నాగులు, మండ్ల సురేష్‌బాబు, వార్డు ఇన్‌చార్జ్ సుభాన్, సుప్రియ పాల్గొన్నారు. అలాగే యద్దల నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ బూదూరు గురవయ్య గాంధీనగర్‌లో ప్రచారం చేశారు. 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బాబు రెడ్డి, జనార్దన్‌రెడ్డి, విద్యాసాగర్, మురళి, ప్రభు, ఫణీంద్రరెడ్డి పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ పట్టణంలోని 16,17 వార్డుల్లోని కరణాలవీధి, మిట్టపాళెంలో ప్రచారం చేశారు. మాజీ కౌన్సిలర్లు కృష్ణప్రసాద్‌రెడ్డి, జమ్మల సుకన్య, రామచంద్రారెడ్డి, సాయి, పెంచల్‌రెడ్డి, రూపేష్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, హరికృష్ణ, యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు. 18 వార్డులో బత్తిని విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ తాళ్లూ రు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి, విజయ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.



చిట్టమూరు బీసీ కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

చిల్లకూరులో..

చిల్లకూరు : బల్లవోలు పంచాయతీ కోరావారిపాళెంలో నాయకులు మారంరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, దువ్వూరు చెంచుకిరణ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఓడూరు పంచాయతీలోని పున్నపువారిపాళెం, ఓడూరు గ్రామాల్లో సర్పంచ్ నాగిశెట్టి శారదమ్మ, పారిచెర్లవారిపాళెంలో ముస్లిం యువత ప్రచారం చేశారు. రాంమోహన్‌రెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, నురుల్లా, రషీద్, కాలేషా ఇస్మాయిల్, సర్పంచ్ ఎల్లంటి సుకన్య, ఎల్లంటి సనత్‌కుమార్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎల్లంటి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే చిల్లకూరులో వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు నందవరం సుబ్బారావు ప్రచారం చేశారు.

కోటలో..

కోట: దువ్వూరు రమణారెడ్డి, పాదర్తి రాధాక్రిష్ణారెడ్డి ఉచ్చూరివారిపాళెంలో ప్రచారం చేశారు. తిమ్మ నాయుడుపాళెంలో యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, సంపత్‌కుమార్‌రెడ్డి, ఆనంద క్రిష్ణమూర్తి, వంశీరెడ్డి ప్రచారం చేశారు.

చిట్టమూరులో..

చిట్టమూరు (చిల్లకూరు) : వైస్ ఎంపీపీ బీవీ రమణయ్య సోమవారం చిట్టమూరు బీసీ కాలనీలో ప్రచారం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ మేరిగ మధుసూదన్ యాదవ్, ఆశ శ్రీనివాసులు, అక్కిం మునెయ్య, బద్దిగ శ్రీనివాసులు, పామల మణికుమార్, నెల్లిపూడి రమణయ్య, గుమ్మడి వెంకటరమణయ్య, వలి మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, మధు, రమమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలక్షణకు మారు పేరు.. వెంకటగిరి తీరు



ఓటర్ల వివరాలు	
మొత్తం ఓటర్లు:	2,39,240
పురుషులు:	1,16,936
మహిళలు:	1,22,300

- మైకా, నిమ్మ తోటలతో దినదినాభివృద్ధి
- నియోజకవర్గ తలమానికం ఐఐహెచ్‌టీ
- విశ్వవ్యాప్తంగా చేనేతవస్త్రాలు

సైదాపురం: వెంకటగిరి నియోజకవర్గం పేరు చెబితేనే మైకా గనులు... రాజులేలిన రాజ్యం గుర్తుకొస్తాయి. ఎటు చూసినా నిమ్మ తోటలు దర్శనమిస్తుంటాయి. ఇక్కడి నుంచి ముఖ్యమంత్రులు, మంత్రులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిథ్యం వహించారు. సీమాంధ్రలో కీలక నేతలుగా ఎదిగిన పలువురు ఈ నియోజకవర్గం నుంచే రాజకీయ అరంగ్రేటం చేశారు. ప్రజలు అన్ని పార్టీలను అక్కున చేర్చుకున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా నేదురుమల్లి రాజ్యలక్ష్మి మాత్రమే ప్రాతినిథ్యం వహించారు. 1955 నుంచి జరిగిన ఎన్నికల్లో 1999, 2004లో మాత్రం నేదురుమల్లి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. మిగిలిన ఎన్నికల్లో మాత్రం వేర్వేరు అభ్యర్థులు విజయం సాధించారు. 1989లో వెంకటగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొత్తవారిని ఆదరించడంలో వెంకటగిరి ప్రజలు దిట్టలు.

పునర్విభజనతో మారిన రాజకీయాలు

వెంకటగిరి నియోజకవర్గం గతంలో బాలాయపల్లె, డక్కిలి, వెంకటగిరి, ఓజిలి, నాయుడుపేట, సైదాపురం మండలంలోని కొన్ని గ్రామాలతో ఉండేది. 2006లో నియోజక వర్గాల పునర్విభజన చేశారు. ఇందులోకి రాపూరు, కలువాయి, సైదాపురం మండలంలోని 17 పంచాయతీలు వచ్చి చేర్చారు. ప్రస్తుతం రాపూరు, కలువాయి, సైదాపురం, బాలాయపల్లె, వెంకటగిరి, డక్కిలి మండలాలున్నాయి.

పెరిగిన ఓటర్లు

ప్రాతినిథ్యం వహించిన ఎమ్మెల్యులగా

1955–పందిలేటి వెంకటస్వామి
1955–67–అల్లం కృష్ణయ్య
1967–ఓరేపల్లి వెంకటసుబ్బయ్య
1978–నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి,
1983–నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి
1985– సాయికృష్ణ యాచేంద్ర
1989–నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి
1994–వీవీవీఆర్‌కే యాచేంద్ర
1999–నేదురుమల్లి రాజ్యలక్ష్మి
2004–నేదురుమల్లి రాజ్యలక్ష్మి
2009–కురుగొండ్లరామకృష్ణ
2014–కురుగొండ్ల రామకృష్ణ
2019–ఆనం రామనారాయణరెడ్డి

నియోజకవర్గంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో 2.20 లక్షల మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం 2,39,240 మంది ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

నియోజకవర్గంలో ఫ్యాన్ గాలి వీస్తోంది

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో హోరుగా ఫ్యాన్ గాలివీస్తోంది. దీంతో ప్రత్యర్థులు హడలిపోతున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.

రాజకీయ పోరు

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంగా ఉన్న సమయంలో 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఓరేపల్లి వెంకటసుబ్బయ్య, ఇండిపెంట్ అభ్యర్థులుగా అల్లం కృష్ణయ్య, నిడిగింటి పరంధామయ్య పోటీ పడ్డారు. నిడిగింటి పరంధామయ్యకు 1,444 ఓట్లు రాగా ఓరేపల్లి వెంకటసుబ్బయ్య 33,136 ఓట్లు దక్కించుకుని విజయం సాధించి మొట్టమొదటి ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 1978లో కాంగ్రెస్ అభ్యర్థిగా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వీఆర్ గోపాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ రెబల్‌గా పోటీ పడ్డారు. 26,696 ఓట్లతో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గెలుపొందారు. 1983లో కాంగ్రెస్ అభ్యర్థిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, ఇండిపెంట్ అభ్యర్థిగా నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బరిలో నిలిచారు. 40,895 ఓట్లతో నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గెలుపొందారు. 1985లో కాంగ్రెస్ అభ్యర్థిగా పెట్లూరు బాలకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా వెంకటగిరి రాజా కుటుంబీకుడు వీబీ సాయికృష్ణ యాచేంద్ర పోటీ పడ్డారు. 55,240 ఓట్లతో వీబీ సాయికృష్ణయాచేంద్ర గెలుపొందారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి నల్లపరెడ్డి చంద్రశేఖ్‌రరెడ్డి పోటీ పడ్డారు. 62,270 ఓట్లతో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నేదురుమల్లి ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1994లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా వెంకటగిరి రాజా కుటుంబీకుడు వీవీవీఆర్‌కే యాచేంద్ర పోటీ పడ్డారు. 61,324 ఓట్లతో వీవీవీఆర్‌కే యాచేంద్ర గెలుపొందారు. దీంతో ముఖ్యమంత్రి రేసులో ఉన్న నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డికి మరోసారి సీఎం పదవి దక్కలేదు. 1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సతీమణి నేదురుమల్లి రాజ్యలక్ష్మి బరిలో నిలవగా టీడీపీ అభ్యర్థి, సినీ నటి దాడిపర్తి శారద పోటీ చేశారు. శారదపై నేదురుమల్లి రాజ్యలక్ష్మి 48,876 ఓట్లతో గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నేదురుమల్లి రాజ్యలక్ష్మి, టీడీపీ అభ్యర్థి రాజా కుటుబీకుడు వీబీ సాయికృష్ణయాచేంద్ర పోటీ పడగా 57,830 ఓట్లతో నేదురుమల్లి రాజలక్ష్మి గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా నేదురుమల్లి రాజ్యలక్ష్మి, టీడీపీ అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణ పోటీ పడ్డారు. 69,731 ఓట్లతో కురుగొండ్ల రామకృష్ణ గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కొమ్మి లక్ష్మయ్యనాయుడు, టీడీపీ అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణ మధ్య పోటీ జరగగా 83,669 ఓట్లతో కురుగొండ్ల రామకృష్ణ మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఆనం రామనారాయణరెడ్డి, టీడీపీ అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణ పోటీ పడగా 1,09,204 ఓట్లతో ఆనం రామనారాయణరెడ్డి గెలుపొందారు.

జూన్ 2019 నుంచి ఫిబ్రవరి 2024 వరకు వివిధ పథకాల లబ్ధి

పథకం	లబ్ధిదారుల	లబ్ధి (రూ. కోట్లలో)
అమ్మఒడి	27,910	22,438,299,544
జగనన్న విద్యాదీవెన	18,871	580,828,682
జగనన్న వసతి దీవెన	14156	247,522,719
రైతు భరోసా	38217	1,574,617,441
ఉచిత పంటల భీమా	1449	15,559,709
సున్నావడ్డీ పంటరుణాలు	5856	17,870,993
ఇన్‌పుట్ సబ్సిడీ	1512	10,760,310
వైఎస్సార్ పింఛన్ కానుక	48197	3,636,009,500
వైఎస్సార్ చేయూత	19113	749,359,000
వైఎస్సార్ ఆసర	40155	991,534,344
సున్నావడ్డీ (పొదుపు)	61232	211,106,701
వైఎస్సార్ కాపునేస్తం	1504	40,228,500
ఈబీసీ నేస్తం	3848	89,178,500
కళ్యాణ (షాదీతోఫా)	73	4,870,713
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	10767	444,626,246
వైఎస్సార్ ఆరోగ్య ఆసరణ	7162	42,810,920
హౌసింగ్(డీబీటీ)	1354	128,116,366
వైఎస్సార్ బీమా	869	178,628,999
వాహన మిత్ర	1888	159,180,000
నేతన్ననేస్తం	2458	164,784,000
జగనన్న చేదోడు	1629	36,240,000
స్పెషల్ కోవిడ్ హెల్ప్	52858	47,924,963
జగనన్న తోడు	7375	28,414,020
నాన్‌డీబీటీ పథకాలు లబ్ధి		
ఇళ్లస్థలాలు	7354	3,168,977,613
జగనన్న విద్యాకానుక	15330	90,955,398
విద్యార్థులకు ట్యాబ్‌లు	1826	21,946,433
జగనన్న గోరుముద్దా	16456	189,837,095
వైఎస్సార్ సంపూర్ణపోషణ	18137	370,786,719
ఇంటికే రేషన్	74310	1,563,623,959

నియోజకవర్గ ప్రత్యేకతలు

- వెంకటగిరి అంటే గుర్తుకు కొచ్చేది. పోలేరమ్మ జాతర. తెలంగాణ, కర్ణాటక, చెన్నైతోపాటు విదేశాల్లో స్థిరపడిన వారు, భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.
- వెంకటగిరి చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి. 70 శాతం ప్రజల జీవనాధారం చేనేత. ఆధునిక టెక్నాలజీతో పట్టుచీరలు నేయడంతోపాటు, ఆన్‌లైన్ వ్యాపారాలు సాగిస్తున్నారు.
- వెంకటగిరి రూరల్ మండలంలోని వల్లివేడు సమీపంలో ఏపీఎస్‌పీ 9వ బెటాలియన్ ఉంది.
- వెంకటగిరి రూరల్ మండలంలోని పెట్లూరులో నిమ్మ, చీనీ పరిశోధన స్థానం ఉంది. పెరివయం వద్ద కృషి విజ్ఞాన కేంద్రం ఉంది.
- దేశంలోనే మూడో స్థానంలో ఉన్న ఐఐహెచ్‌టీ వెంకటగిరిలో ఉంది. ఆ కళాశాలలో చేనేతలకు సంబంధించిన డిప్లొమా కోర్సులు నిర్వహిస్తున్నారు. ఏపీ, తెలంగాణ, చెన్నై, కర్ణాటక రాష్ట్రాల విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు.
- రాపూరు మండలంలో పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఉంది.
- పెంచలకోనకు చెందిన విజయేశ్వరిదేవి ట్రస్టు ఆధ్వర్యంలో రాపూరు, డక్కిలి, సైదాపురం మండలాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.
- డక్కిలి మండలంలోని దేవుని వెల్లంపల్లెలో స్తంభాలగిరీశ్వరయ్యస్వామి ఆలయం ఉంది.
- బాలాయపల్లె మండలంలో చోళుల కాలం నాటి పురాతన షణ్ముక సుబ్రమణేశ్వరస్వామి ఆలయం ఉంది.

ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు

వెంకటగిరి ఎమ్మెల్యేగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డిని పార్టీ సస్పెండ్ చేసి, మాజీ ముఖ్యమంత్రి కుమారుడైన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి సమన్వయకర్తగా ఏడాది క్రితం బాధ్యతలు అప్పగించింది. అప్పటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 72 వేల ఇళ్లు తిరిగి వారి సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా తిరుపతి పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ పటిష్టతకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణ పోటీ పడుతున్నారు.

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఓజిలి : మండలంలోని వాకాటివారి కండ్రిగ, వెంకటరెడ్డిపాళెం, కొండవల్లిపాడు, ఓజిలి, చిలమానుచేను, భువనగిరిపాళెం, బట్లకనుపూరు, రాచపాళెం గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్‌లో 87.83 శాతం పోలింగ్

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను సోమవారం రెండో రోజున స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. నాలుగు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఒక్క పోస్టల్ ఓటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే వారివి 1,817 ఓట్లు ఉన్నాయి. ఇందులో ఆదివారం 922 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుని 51.36 శాతం ఓటింగ్ పర్సంటేజీని పూర్తి చేసిన విషయం తెలిసిందే. సోమవారం 674 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఆది, సోమవారాల్లో కలిపి 1596 ఓట్లు పోలై 87.83 శాతం ఓటింగ్ పోలైంది. రాబోయే రెండు రోజులపాటు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందని ఎన్నికల అధికారి ఆర్ చంద్రముని తెలిపారు.

వీబీఎస్ విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న వీబీఎస్ విద్యార్థులు

నాయుడుపేటటౌన్‌: పట్టణంలోని బేరిపేటలోని సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చి వద్ద నుంచి విరామకాల బైబిల్ పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు సోమవారం సాయంత్రం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బేరిపేటలోని చర్చి వద్ద సోమవారం శిక్షణ తరగతులను ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు బైబిల్‌లోని నీతి వాక్యాలు, భక్తి పాటలు, సంగీతం, కథలు తదితర కార్యక్రమాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. తద్వారా పిల్లల్లో నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. శిక్షణ తరగతులు పూర్తయిన అనంతరం చర్చి నుంచి పట్టణంలో పలు ప్రధాన వీధుల్లో దైవ సూక్తులు పాడుతూ పిల్లలతో ర్యాలీ నిర్వహించి ఆకట్టుకున్నారు.

దొరవారిసత్రం: వెదురుపట్టు గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, నాయుడుపేట: పట్టణంలో ప్రచారం చేస్తున్న చైర్ పర్సన్ దీపిక, ఎమ్మెల్యే కుమార్తె దివిజ, రాజారెడ్డి, దొరవారిసత్రం: అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య







జగనన్నకు ఓటేసి రుణం తీర్చుకుందాం

- పేదలు బాగుపడితే బాబు ఓర్వలేడు
- సంక్షేమం కోసం ఫ్యాను గుర్తుకు ఓటేయండి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య



తుమ్మూరులో కిలివేటి కుటుంబ సభ్యులతో పాటు నాయకులకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

దొరవారిసత్రం : గడప వద్దకు సంక్షేమ పథకాలను పంపించి, పేదల మేలు కోరిన జగనన్నకు ఓటేసి రుణం తీర్చుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. ఆయన సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఆయనకు మద్దతుగా అక్కరపాక గ్రామంలోని యూత్ బైక్ ర్యాలీ చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు చేసిన కుట్రల వల్ల పింఛన్‌దారులకు నగదు సకాలంలో అందక అగచాట్లు పడ్డారని చెప్పారు. వలంటీర్లు స్వచ్ఛందంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తుంటే దీన్ని చూసి ఓర్వలేక బాబు ఈ పాపానికి ఒడిగట్టారని దుయ్యబట్టారు. ప్రతి పథకం గడపవద్దకు రావాలంటే, జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ఏ పథకం రావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఇలాంటి దళారి వ్యవస్థను జగనన్న ప్రభుత్వం పూర్తిగా నిర్మూలించి, ఏ పథకమైనా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకుందన్నారు. సంక్షేమ పాలన కోసం ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ రమేష్, ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షులు పురుషోత్తం, హరి, మండల నాయకులు రమణారెడ్డి, మునస్వామినాయుడు, ప్రభాకర్‌రెడ్డి, మధురెడ్డి, దయాకర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, రాహుల్‌రెడ్డి, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, బాబురెడ్డి, భారతి, శ్రీనివాసులరెడ్డి, అనిల్‌కుమార్, శివారెడ్డి, మణి, సుబ్రమణ్యం, బాబునాయుడు, మునీంద్రయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలవెల్లివారి వీధిలో ప్రచారం

సూళ్లూరుపేట : పట్టణంలోని 21వ వార్డులో మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుమార్తె కిలివేటి సౌజన్య సోమవారం సాయంత్రం ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరు పద్మ మిల్టన్, చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణారెడ్డి, పము జులు విజయలక్ష్మీ, ఊటి మునీంద్రబాబు, జనార్దన్, రజనీ, వక్ఫ్ బోర్డు సభ్యులు నిషాంతా సుల్తానా ముంగర అమరావతి, వాయిలూరు, ఖాన్ బాయ్, బండి రాజేష్ స్వప్న, దయాకర్ పాల్గొన్నారు.

టీడీపీని నమ్మే పరిస్థితిలో లేరు

నాయుడుపేటటౌన్ : ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే టీడీపీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఎమ్మెల్యే సతీమణి కిలివేటి సుభాషిణి, కుమార్తెలు, సౌజన్య, దివిజ అన్నారు. సుభాషిణి స్వగ్రామమైన తుమ్మూరులో వారికి అపూర్వ స్వాగతం లభించింది. వారు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రజలు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకుతుంటే, సీఎం జగన్ ఇంటింటికీ వైద్యం, నగదు పంపించి ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రతిపక్షాల నాయకులు హైదారాబాద్‌లో వారి ఇళ్లకు మాత్రమే పరిమితమయ్యారని చెప్పారు. వీరితోపాటు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడి మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, నరసారెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కటకం జయరామయ్య, గంధవల్లి సిద్దయ్య, రత్నశ్రీ, చంద్రమౌళిరెడ్డి, పసల హరిబాబు, తుంగా కోటయ్య, మేర్లపాక వెంకటేష్, ఇరుగు సాయి, న్యాయవాది శ్రీనివాసులు, అనపల్లి లక్ష్మయ్య, పాలేటి నాగార్జున పాల్గొన్నారు.

- పట్టణంలోని రాజగోపాలపురం, గిండివారి తోట, అగ్రహారపేట తదితర ప్రాంతాల్లో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డితోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్య కుమార్తె డాక్టర్ దివిజ విస్తృతంగా పర్యటించారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు గందవల్లి సిద్దయ్య, భరత్, కొండయ్య మేస్త్రీ, నారాయణ రెడ్డి, కటకం జయరామయ్య, జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, పాపాడి చంద్రారెడ్డి, ఈదా రత్నశ్రీ, నిడిగింటి చిట్టబాబు, పార్టీ యువజన విభాగ పట్టణ అధ్యక్షులు పాలేటి నాగార్జున, మారబత్తిన లక్ష్మీనారాయణ, సాధు మోహన్, బాబాయ్, గంధవల్లి భరత్ పాల్గొన్నారు.



ఓటర్లను అభ్యర్థిస్తున్న కిలివేటి సుభాషిణి, కుమార్తెలు, చైర్ పర్సన్

భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

పెళ్లకూరు: నియోజకవర్గంలోని ఓటర్లందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని స్థానిక జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా ఓటర్లకు పిలుపునిచ్చారు. అక్కగారిపేటలో సోమవారం స్థానిక యువతతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యువత చుట్టు సాయి సింధూజ, ఉమేష్, హరికృష్ణ, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి సీఎంగా చేసుకుందాం

ఓజిలి : పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసి వారి సంక్షేమానికి పాటు పడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని సేవాదళ్ జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దిలీప్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత రవీంద్రరెడ్డి అన్నారు. మండలంలోని కురుగొండ్ల గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు వేణురెడ్డి, సుధాకర్ యాదవ్, శివారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.











దొరవారిసత్రం: మావిళ్లపాడులో, వెదురుపట్టురాజుపాళెం ఎస్టీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి, ఓజిలి: కురుగొండ్లలో ఓట్లడుగుతున్న నాయకులు, పెళ్లకూరు: అక్కగారిపేటలో ప్రచారం చేస్తున్న స్థానికులు, దొరవారిసత్రం: బైక్ ర్యాలీ చేస్తున్న యువత

బీసీల సత్తా చాటి చెబుదాం

- బీసీలకు అగ్రస్థానం ఇచ్చిన జగనన్నకు అండగా నిలబడదాం
- ఫ్యాను గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకుందాం
- రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్‌రావు
- నాయుడుపేటలో బీసీల గర్జన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, వేదికపై బీద మస్తాన్ రావు

నాయుడుపేటటౌన్: అన్ని రంగాల్లో బీసీలకు అగ్రస్థానం ఇచ్చిన జగనన్నను మరోసారి గెలిపించుకుని, సత్తా చాటుదామని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని పండ్లూరు జాతీయ రహదారిపై ఉన్న ప్రవేటు హోటల్‌లో సోమవారం సాయంత్రం బీసీల గర్జన సదస్సు నిర్వహించారు. దీనికి రాజ్యసభ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సదస్సులో ముందుగా ఎంపీలతో పాటు తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను స్థానిక బీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఎంపీలు మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ చేయని విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. ఈ ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యంగా రాజకీయాల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నామినేటెడ్ పదవులను సైతం బీసీ మహిళలకు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల ఓసీలకు కేటాయించిన స్థానాలను బీసీలకు ఇచ్చి వెనుకబడిన వర్గాల పక్షపాతిగా జగన్ నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన బీసీలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబు బీసీలను కించపరుస్తూ చులకన భావంతో మాట్లాడిన సందర్భాలను వారు గుర్తు చేశారు. టీడీపీ, జనసేనతో పాటు బీజేపీ సైతం పేదలకు ఇంగ్లిష్ మీడియం విద్యను అవహేళన చేస్తూ మాట్లాడారన్నారు. బీజేపీ అగ్రనేత అమిత్‌షా సైతం పేదలకు ఇంగ్లిష్ మీడియం విద్య అందిస్తున్న వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడాన్ని వారు ఖండించారు. టీడీపీతో పాటు దాని కూటమి పార్టీ కుట్రలను పటాపంచలు చేస్తూ రాష్ట్రంలో బీసీలందరూ ఐక్యంగా ఉండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీసులతో తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి, సూళ్లూరుపేట అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను బీసీలు ఆదరించాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులుగా భావించి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. బీసీలతో పాటు అన్ని వర్గాల వారికి అండగా ఉండి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ డీ సురేంద్ర, డైరెక్టర్ శీను, మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరింబాయి చెంచయ్య మొదలియార్, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మీ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఓట్టురు రాధ, నియోజవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన బీసీ నాయకులు ఒట్టుకు కిషోర్ యాదవ్, అత్తికాయల శ్రీనివాసులు, ముమ్మడి సుబ్బారావు యాదవ్, జెట్టి వేణు యాదవ్, గంధవల్లి సిద్దయ్య తదితరులు ఉన్నారు.





వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్‌రావు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను సత్కరిస్తున్న బీసీ నాయకులు, బీసీ మహిళ ఎమ్మెల్సీ పోతుల సునీతను సత్కరించిన నాయకులు

వైఎస్సార్‌సీపీతోనే వెంకటగిరి అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న రాజా కుటుంబీకులు

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్‌సీపీతోనే వెంకటగిరి అభివృద్ధి సాధ్యమని వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు, ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణయాచేంద్ర తెలిపారు. ఆయన సోమవారం పాళెంకోట, మొక్కలపాడు, త్రిపురాంతక బట్లపల్లి, లాలాపేటలో ప్రచారం చేశారు. పేద ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఆయనకు అందరూ అండగా నిలవాలన్నారు. సర్వజ్ఞ కుమార యాచేంద్ర మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పేదల పార్టీ అని తెలిపారు. ఇంటి వద్దకే రేషన్, పింఛను, ప్రభుత్వ సేవలను అందించిన ఘనత జగనన్న వల్లే సాధ్యమైందన్నారు. ఈ ప్రభుత్వమే మళ్లీ రావాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు బొలిగర్ల మస్తాన్‌యాదవ్, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, ఎంఏ నారాయణ, కావేరిపాకం రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల గిరియాదవ్, వేణురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఓట్ వినియోగించుకున్న ఎనిమిది మంది



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఎనిమిది మంది హోమ్ ఓటును సోమవారం వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి రమణయ్య తెలిపారు. ముందుగా దివ్యాంగులు, 85 ఏళ్లు నిండిన వారి ఇళ్లకు వెళ్లి ఓటు ఎలా వేయాలో అధికారులు వారికి వివరించడంతో వారు రహస్యంగా ఓటు వేశారు. బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మొదట పాటు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకం చేశారు. అనంతరం విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

క్రీడలతో మానసిక వ్యక్తిత్వ వికాసం

రేణిగుంట : క్రీడలతో శారీరక దృఢత్వంతోపాటు వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని మోహన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వాహకులు కిషోర్ తెలిపారు. రేణిగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో సోమవారం మోహన్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. తిరుపతికి చెందిన కిషోర్, ప్రశాంత్ జట్టు విజేతగా నిలవగా, రేణిగుంటకు చెందిన కరీం, సుధాకర్ జట్టు రన్నర్‌గా, పిచ్చాటూరుకు చెందిన మధు, కార్తీక్ జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, రంగా, సుధ, కరీం, కృష్ణయ్య, నగేష్, అనీల్, ధన, మహేందర్, మురళీ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పరిశీలన



కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

సత్యవేడు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని, పాలిటెక్నిక్ శాఖాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు మాట్లాడుతూ ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఓటింగ్ సెంటర్లో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. తహసీల్దార్ రామాంజనేయులు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కె.రవి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.5 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న పల్లమాల సుధాకర్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన శశాంక్ పల్లమాల, మంజులనాయుడు కుటుంబ సభ్యులు రూ.5 లక్షల విరాళం ఇచ్చారు. ఈ మేరకు నగదును సోమవారం ఆలయ అధికారులకు అందజేశారు. వారికి అధికారులు స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించి గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేదపండితులతో ఆశీర్వచనం ఇప్పించారు. తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు.